

మండుటెండ - మంచి గంధం

యార్లగడ్డ రుక్మాంబిచ్చేశ్వరి

ప్రమోద పళ్ళు జ్వరంతో పేలిపోతున్నది. కళ్ళు తెరచి చూడాలని వుందిగాని కను రెప్పలు బరువుగా వాలిపోతున్నాయి.

మూడురోజులనాడే భర్త స్వగ్రామం వెళ్ళాడు ధాన్యం వసూలు చేయించడానికి. ప్రమోదకి భర్తవెళ్ళిన సాయంత్రమే విపరీతంగా జ్వరం వచ్చింది. రాత్రంతా తనతో పాటు జాగారంచేసి ఉదయం కాఫీ చేసిఇచ్చి మళ్ళీ కొంచెం సేపటిలో వస్తానని చెప్పి క్రిందికి వెళ్ళింది సుజాత. ఇంతవరకూ రాలేదు.

బాబు ఆకలికి ఇల్లెగిరిపోయేలా ఏడుస్తున్నాడు. వాడికి పాలుకాచి పట్టేస్థితిలో తను లేదు. సుజాత రావలసిందే. వాడు ఏడిస్తే ఆపిల్లప్రాణం కొట్టుకుంటుంది. పిచ్చిపిల్ల తనన్నా వాడన్నా ఎంతో మక్కువ.

బాబిగాడి ఏడుపు తను భరించలేకుండా వుంది. వాడి ఏడుపువింటూనే పైకి పరుగెత్తుకొచ్చే సుజాత అర్ధ గంట నుండీ గుక్క పట్టి ఏడుస్తున్నా రాలేదు. పనికాలేదో ఏమిటో? అనుకుంటూ మెల్లగా లేచింది. కళ్ళు తిరిగాయి గోడ ఆసరాగా తీసుకుని మెల్లగా మెట్లదగ్గరకు వెళ్ళింది.

సుజాతా అని బిగ్గరగా పిలిచాననుకుంది. గాని పిలుపు నీరసంగావచ్చి క్రిందికి వినపడ లేదు. పిట్టగోడ పట్టుకుని క్రిందికి వంగి చూసింది. సుజాత పైకి రావటానికి మెట్ల దగ్గరకు వచ్చింది. అమ్మయ్య అనుకుంది ప్రమోద.

'సుజాతా!' అని పిలిచింది పెదతల్లి కమలమ్మ.

"ఏమి" అన్నట్లు లగి ఆమె వైపు చూసింది సుజాత.

'నీవు పైకి వెళ్ళకు' అన్న పెదతల్లితో "ఏం; ఎందుకని" అంది సుజాత ఆశ్చర్యంగా.

"ఆమెకు పట్టి జ్వరంకాదు మసూరి పోసింది. నేనిందాక వెళ్ళివచ్చాను. అది అంటు రోగం. నీవా పెళ్ళికావలసిన దానివి. తల్లిలేని దానివి కనుక ఇంతగా చెబుతున్నాను" అంటూ ఆదరాసంగా ఆగింది.

"బాబుచూడు ఎలా ఏడుస్తున్నాడో వాడిని తీసుకుని వస్తానంటూ మెట్లు ఎక్కుతోంది" సుజాత.

"ఆహా, ఉద్ధరించేది బయలుదేరింది, ఆవిడేమన్నా నీకు మేనత్తకూతురా! మేన మామ కూతురా!"

సగం మెట్లెక్కిన సుజాత చటుక్కున వెనుతిరిగి "అంత పెద్దగా అరవకూ; అక్కయ్యగారు వింటే బాధపడతారు" అంటూ విసవిసా పైకి వచ్చింది.

ఈ సంభాషణ విన్న ప్రమోద మనసు భయంతో గడ్డకట్టింది. పైకివచ్చిన సుజాత అక్కడే నిలబడిన ప్రమోదను చూసి తప్పు చేసినదానిలా తలదించుకుని బాబును తీసుకుని క్రిందకి వెళ్ళిపోయింది.

భగవాన్ తనకు సుబాచియా! తనవారెవరూ దగ్గరలేరు. భర్త కూడా లేకుండా వెళ్ళారు. ఎవరూ లేకుండా తనకీస్థితి ఏమిటి? నెమ్మదిగా తిరిగి ఇంటిలోనికి వెళ్ళింది. అద్దంలో తన ముఖంచూసుకుందామని డ్రాయరు దగ్గర ఒక నిముషం ఆగింది. భయంవేసింది. అయినా అద్దం చేతిలోనికి తీసుకుని చూసుకుంది. అక్కడక్కడా బొబ్బలు కనిపించాయి అద్దంపదిలేసి మెల్లగా మంచంమీద ఒరిగింది. తనకు తెలియకుండానే కన్నీరు చెంపలమీదికి జారుతున్నాయి. తన శరీరం మీద జ్వరపు వేడికన్నా వేడిగావున్న కన్నీరు దిండుమీదపడి లోనికి ఇంకిపోతున్నాయి; తనలోని ఆవేదనలా.

అదెంత భయం కరమైన వ్యాధో తనకు తెలియనిది కాదు. "అక్కా! మాష్టారు వారం రోజుల వరకూ రానన్నారుకాదా; అన్నయ్యను పంపనా? త్వరగా వచ్చేస్తారు" అంది సుజాత ప్రమోద కన్నీటిని బాధగా చూస్తూ. సుజాత వచ్చినట్లు కూడా గమనించలేదు ప్రమోద.

ఏం చెప్పాలో తోచని ప్రమోద బాబే డమ్మా అని అడిగింది.

"అన్నం తినిపించి కాసేపు ఎత్తుకుని త్రిప్పాను నిద్రపోయాడు" అంటూనే ప్రమోదకు కాఫీ చేయటానికి వంటింట్లో కెళ్లింది సుజాత.

ప్రమోద మనస్సునిండా భయంకరమైన ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి. అందమైన తన ముఖం మచ్చలుపడి వికృతంగా తయారవుతుంది కాబోలు. ఒక మచ్చలన్న మాటేమిటి? అవిటితనం రావచ్చు, గ్రుడ్డి రావచ్చు: అలా జరిగినవారెందరో తనకు తెలుసు. శరీరం భయంతో జలదరించింది.

"నా ప్రాణాలైనా తీసుకుపోగానీ నాకు అంగవైకల్యం మాత్రం కలిగించకు భగవాన్! నేను భరించలేను. కుంటిగానో, గ్రుడ్డిగానో బ్రతకలేను" అంటూ రెండుచేతులూ కలిపి కనిపించని దేవునికి నమస్కరించింది.

ప్రమోద సౌందర్యారాధకురాలు! అందమైన దృశ్యాన్నిగాని, అందమైన మనుష్యులనుగాని చూసి తన్మయత్వంతో తనను తాను మరచిపోయే ప్రమోద అనాకారులను అసహ్యించుకొంటుంది. అవిటివారిని ఏవగించుకొంటుంది.

ప్రమోద చిన్నతనంలో, వారి గ్రామానికి ఒక బిచ్చకత్తె వచ్చింది. వాకిట నిలబడి అమ్మాజీ బొక్కెడు ముద్దెయ్యిరి నీకాలు మొక్కుత, బంగారుతల్లి నీ చెప్పులు మోస్తానని వేడుకుంటున్నది.

ముద్ద తీసుకుని బయటకువచ్చిన ప్రమోద ఆమెవంక చూసి కెవ్వున కేకవేసి ముద్దనలాగే నేలమీద పడవేసి గభాలున ఇంటిలోనికి వెళ్లి తలుపులు మూసివేసి వాటినానుకుని నిలబడిపోయింది.

మోకాళ్లు దగ్గరనుండీ క్రింద పెద్ద పెద్ద పుళ్లుపడి రసికారుతున్నవి. చేతివ్రేళ్లు గోళ్లులేక మొండిగా వంకర్లుతిరిగి వున్నాయి. కళ్ల రెప్పలమీద కుంకుడు గింజలంత పొక్కులు కలిగి ఎఱ్ఱగా రక్తం చిమ్ముతూ ఆ రక్తం కళ్లతోనుండే వస్తున్నట్లుంది. పెదవులు ముగ్గిన దోసకాయ పగిలినట్లు పగుళ్లు విచ్చి చీము కారుతున్నాయి. ఇంకా వాకిటిలో నిలబడి బిచ్చగత్తె దీనంగా వేడుకుంటున్నది. "అమ్మా! కాస్త ముద్దెయ్యిరి" "బొర్రల్లుడొస్తడు" మీ పాడిపంటలు చల్లగుండాల", "ధర్మలోగిళ్లు చల్లగుండాల" అంటూ.

ఆ మాటలనుకూడా వినలేనట్లు ప్రమోద రెండు చెవులలోనూ తన చూపుడు వ్రేళ్లను బిగించింది. ఆనాటినుండీ ఆ బిచ్చకత్తె కొన్నాళ్లపాటు రోజూ వచ్చేది.

ఆమె కేకలు అవతలి యిళ్లవద్దే విన్న ప్రమోద తలుపులు బిగించి ఆమె తన యింటిని దాటిపోయేకగాని బయటకు వచ్చేది కాదు.

రైలులోనో, బస్సులోనో ప్రయాణంచేసేప్పుడు ఎవరైనా కుంటి, గ్రుడ్డి బిచ్చగాళ్లు వస్తే వారికి పైసలిచ్చేదికాదు సరికదా, ముఖాన్ని కిటికీలోనుండి బయటకు పెట్టి ప్రకృతిని చూస్తూ వాళ్లు తనను దాటేసిన తరువాత గాని ఈ వైపుకు తిరిగేది కాదు.

ఈ అవిటితనంతో "వీరంతా బ్రతకకపోతే నేం" అనుకునేది; వాళ్లు బ్రతికి ఉండటమే మహా పాపమైనట్లు. అవన్నీ ప్రమోదకు వరసగా గుర్తు రాసాగాయి. తన యీ అవివేకానికి కనువిప్పు కలుగజేయటానికే దైవం ఇప్పుడీ రోగం రూపంలో తనను శిక్షించబోతున్నాడా!

"తండ్రీ! ఇంత పెద్ద శిక్ష నేను భరించలేను స్వామి" అంటూ విలపించింది.

"లక్కా! కాఫీ త్రాగు" అంటూ కుదిపి లేపి కప్పు చేతికిచ్చింది సుజాత. ఆమె స్థితికి సుజాత కెంతైనా బాలిగా వుంది. క్రిందికి వచ్చి అన్నగారిని పంపింది మాస్టారిని తీసుకురమ్మని.

మోహన్‌ని తీసుకు వస్తానని వెళ్లిన సుజాత "అన్న" ఆరుమైళ్లు తమ గ్రామం నుండీ ప్రైయివేటు బస్సులో పడి కట్టుకున్న బట్టలు అంగుళం మందంగా పట్టిన దుమ్ము వంక దిగులుగా చూసుకుంటూబస్టాండుకు వెళ్లాడు. అక్కడ ఒక్క బస్సుకూడా లేదు. ఎవరినో అడిగాడు విజయవాడ వెళ్లే బస్సు ఎన్ని గంటలకు వుందని. అతడుప్పుడే అడవి విడచి ఊరిలోనికి వచ్చిన వింతజంతువుని చూసినట్లు చూసి "ఎక్కడో పిచ్చి మాలోకంలా వున్నావు, ఇవాళ బంద్, ఏ వాహనం రోడ్డుమీద నడవదు" అన్నాడు.

తిరిగివచ్చిన అన్నగారి యీ మాటలు విని ఉసూరుమంది సుజాత. ఉద్యమం ఉధృతంగా వుంది. ఈ తీవ్రత తగ్గే వరకూ ప్రయాణం చేయలేమని, ఆ ఖరికి పోష్టు కూడా వెళ్లదు అని చెప్పాడు.

బాబు బాధ్యత పూర్తిగా సుజాత తీసుకుంది. వాడివి పైకి తల్లి దగ్గర కనులు తీసుకు వెళ్లటం లేదు.

ప్రమోదకు పొక్కులింకా పత్తుగా లేచాయి. పళ్లు పెనంలా కాలిపోతున్నది. దాదాపు అపస్మారక స్థితిలో వుంది.

వేడిగా కాలిపోతున్న శరీరానికి చల్లగా తగిలినట్లు బరువుగా కనురెప్పలు ఎత్తి చూసి అదిరిపడింది ప్రమోద. తాని ఇంటికి వచ్చినప్పటి నుంచి ఏ ఆకారాన్ని చూసి అసహ్యించుకున్నదో ఏ వికృతాకారాన్ని తను కలలో కూడా చూడటానికి కష్టపడదో అదే ఆకారం.

ఎటువైపు చూస్తున్నదో తెలుసుకోలేనంత మెల్లకన్ను, ముందుకు అంగుళం పొడుగున సాగి బొల్లిమచ్చలున్న క్రిందిపెదవి, పొరలవలే పైకి పొడుచుకువచ్చిన పైపళ్లు, నల్లనిరంగు, నాలుగడుగులు మించని పొట్టి శరీరం కలిగిన వికృతరూపం. తన మంచం పట్టెమీద కూర్చుని తనకు వేపమండలతో విసురుచున్నది. కడుపులో చేయ్యిపెట్టి దేవి వచ్చింది. ఒక్క క్షణంకూడా నిన్నునేను చూడలేనట్లు కళ్లు మూసుకుంది ప్రమోద.

పదినెలలక్రితం ప్రమోదభర్త మోహన్‌కు ఈగ్రామం హైస్కూలుకు ట్రాన్స్‌ఫర్ అయితే ఈ మేడపై భాగంలో అద్దెకు దిగారు. వచ్చిననాడే ఈ వికృతరూపం చూసి ముఖం చిట్లించుకొంది ప్రమోద. డాబా



కార్టూన్‌లు పంపేవారు స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరుకూడా పంపడం మంచిది సం

రష్యన్ భాష
తెలుగు అక్షరరష్యన్ నేర్చు-బడును పాఠములు పోస్టులో పంపబడును నెలఖర్చు ఐదు వివరములకు అడ్రసు వ్రాసిన పోస్టల్ కవరు పంపగలరు
అడ్రసు — SREE RAJ
59 Lake view Road
MADRAS 600033

టి. నగర్‌లో (సిటీ) హిందీ క్లాసు కలదు పై అడ్రసుకు వ్రాయండి

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!
హస్తప్రయోగం అంగము చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి శుక్లనష్టము నపుంసకత్వము హెర్నియా చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును
నరిజీజము (బుట్ట), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ రండి
డా॥ దేవర, నెం. 551,
మూర్వాడి గుడివద్ద, తెనాలి.
అలాగే: 2-ఏ, శివాళీ స్ట్రీట్, మద్రాసు-17.

ఉపాధ్యాయులు మెచ్చినది. విద్యార్థులకు నచ్చినది
తెలుగు-ఇంగ్లీషు పాండిత్యనిఘంటువు
వెల రు. 2.25
ఈ పుస్తకములో అ నుండి హ వరకు తెలుగు పదములకు ఆంగ్ల అర్థములు తెలుపబడినవి మరియు కుటుంబసభ్యులు కూరగాయలు, జంతువులు పక్షులు మొదలగువానికి ఆంగ్లపదములు వాటికి తెలుగు ఉచ్చారణము ప్రత్యేకముగా ఇవ్వబడినవి
కావలసినచోట మీదగ్గరనున్నబుక్‌షాపులో అడగండి
న్యూస్టూడెంట్స్ బుక్‌సెంటర్
పటమటరోడ్డు విజయవాడ.2

మండుటెండ మంచిగంధం

ముగ్గురన్నదమ్ములది పెద్దకోడలు కమలమ్మ వచ్చినది మొదలు తనతో బాగా కలిసి పోయింది ఆమెకు వాక్‌చాతుర్యం మెండు రెండవ ఆమె బాలింత జబ్బుచేసి చనిపోయిం దట ఆమె కూతురే సుజాత పదునాలు గేండ్ల పిల్ల ప్రమోదకు బాగా చెరిక అయ్యింది పిలవాడన్నా తనన్నా ఆపిల్లకి ఆపేక్ష సుజాతంటే ప్రమోదకు తల్లిలేని పిల్ల లని జాలి మూడవ ఆమె ఈ వికృత రూపం లలితమ్మ

లలితమ్మకు ప్రమోదతో మాట్లాడాలని ఎంతో మక్కువ ప్రమోద సుందర రూపాన్ని చాటుగా తనివితీరా చూస్తుంది తనతో ఆమె మాట్లాడే అవకాశం కలుగనివ్వదు ప్రమోద, లలిత భర్త సూర్యం లలితను అపురూపంగా చూసుకోవటం ప్రమోదకు ఒకఅంతుపట్టని వింత

అంత తియ్యగా మాట్లాడె కమలమ్మ సుజాతనుకూడా తనవద్దకు రావద్దని ఆంక్ష పెట్టింది. రూపమే లేపి మనసు విషం కాబోలు ఏ ఆకారాన్ని చూసి లాసనహ్యించు కుందో ఆమె, తనకు వచ్చింది భయంకర మైన అంటురోగమని తెలిసికూడా తన మంచంమీద కూర్చుని తనకు సేవచేస్తున్నది ఇది సంభవమా!

"అమ్మా! లేచి కాంచెం ఈ కొబ్బరి నీళ్లుత్రాగు," అన్న లలితమ్మ మాటలువిని కళ్లు విప్పింది ప్రమోద

చేతిలోని వేపమండలను ప్రక్కనున్న స్టూలుమీద పెట్టి ప్రమోదను లేపి కూర్చో బెట్టి గ్లాసు నోటికందించింది రెండు గుటకలు వేసి వెంటనే వాంతి చేసుకుంది లలితమ్మగారి వీరంలా ఖరాబయ్యింది నొచ్చు కుంది ప్రమోద లలితమ్మగారి ముఖాన చిరాకుగాని, అప్రసన్నత గాని గోచరించక పోవటంతో ప్రమోద మరింత ఆశ్చర్య పోయింది

ఈ ఊరు వచ్చిన రాత్రిలో ఏదో పండుగ వస్తే పాయసం పంపింది లలితమ్మ దానిని భర్త చూడకుండా నీళ్ల తూము దగ్గర పోసి కడివెడు నీళ్లుపోసిన సంఘటన గుర్తు వచ్చింది ప్రమోదకు ఆ చర్య భర్త చూసి చాలా నొచ్చుకున్నారు పెళ్లయిన దగ్గర నుండీ భార్య వింత మనస్తత్వానికి అతనికి బాధగానే వుంది

వెండిలా మెరిసిపోతున్న వెన్నెలలో డాబా మీద ప్రక్క పరచి భర్త ప్రక్కనే చేరిన ప్రమోదతో "పిచ్చి ప్రేమూ! సౌందర్యం శరీరానికె కాదు మనసుకు కూడా వుండాలి మంచిముత్యమంత ఎలువైనదీ మల్లెపూ వంత స్వచ్ఛమైనదీ అయిన మనసున్న మనిషికి అందం లేకున్నా లోటు లేదు పరిసరాలను పరిమళ భరితం చేస్తూ సౌంద ర్యం లేకపోయిన సౌరభం కలిగిన సంపంగి జన్మ చరితార్థం కాదా? మనసుకు సౌంద ర్యం వున్నపుడే శరీర సౌందర్యానికి రాణింపు అది తెలుసుకున్నపుడే నీవారాధించే సౌందర్యా నికి సార్థక్యత" అంటున్న భర్త మాటలను "ఇంత చక్కని వేళలో ఆ గొడవలన్నీ ఎందుకు పొనిస్తారూ" లంటూ లేలికగా కొట్టిపారేసింది వెన్నెల అందాన్ని చూస్తూ మైమరచి భర్త గుండెలపైకి వరిగి ఇపుడ దంతా గుర్తుకు వచ్చి మనసు బాధగా మూలిగింది

బట్టలు మార్చుకు వచ్చి మరలా వేప మండలు తీసుకు విసురుతూ మంచం మీద కూర్చున్న లలితమ్మ వైపు ఆత్మీయత ఉట్టి పడేలా చూసింది ప్రమోద

"పిన్నీ! నేను మళ్లీ లేచి హ్యాపీగా తిరుగుతానంటావా! నేను వారిని చూస్తానా! ఏ కుంటిదాన్నో, గుడ్డిదాన్నో అయిపోనుగదా!" అంటూ వెలగా ఏడ్చింది

"పిచ్చిపిల్ల మసూచి వచ్చిన వారం దరూ అంగ వైకల్యం పొంది తీరాలని ఎక్కడా సిద్ధాంతం లేదు పత్యం సరిగ చెయ్యకపోవటం లాటి అవక తవకలు జరిగితే అలాటి ఆపదలు సంచవిస్తాయి నీ కలాటి లోటు జరగకుండా నేను చూసుకుంటానుగా ని ముఖాన్న గుంటలు కూడా ఎక్కువగా పడకుండా చూడగలను నీవు నిశ్చింతగా వుండు" అంటూ హామీ ఇచ్చింది

ప్రలపూటా దిగదుడుపులు తుడిచేది చెరువులోని నంద్రు లెప్పించి శరీరానికి పూత పెట్టించేది కన్నతల్లి కన్నా మిన్నగా ఆహార్ని శలూ, ప్రమోద నంటి పెట్టుకుని సేవ చేసింది లలితమ్మ ప్రమోద అదృష్టమో లలితమ్మ సేవల ఫలితమో ఏ అవిటి తనమూ లేకుండానే తను వచ్చి వెళ్లిన గురుతుగా ముఖాన అక్కడక్కడా చిన్న చిన్న గుంటలు మిగిల్చి వెళ్లింది మసూచి

ప్రమోదకు పత్యంపెట్టి నిద్రపోకుండా అతిజాగరూకతతో దగ్గరే కూర్చుని కబుర్లు చెబుతూ కాలక్షేపం చేయించింది

"పిన్నీ! నీదింత గొప్ప మనసు కనుకనే బాబాయిగారు నిన్నంత అపురూపంగా చూసుకుంటున్నారు" ఏంచూసి నిన్ను బాబాయిగారు పెళ్ళాడా"రని అడగాలనుకునే ప్రశ్న ప్రశంశగామారి ప్రమోదచేత యిలా పలికించింది

లలితమ్మ ప్రమోదకు సమాధానమైతే యివ్వలేదుగాని, మనసు మాత్రం పాతిక సంవత్సరాల గతంలోకి దూసుకుపోయింది

* * *

తిరుపతికొండమీద ధర్మదర్శనం కోసం నిలబడి కదలలేక కదులుతున్న క్యూతోపాటు కదిలిపోతున్న లక్ష్మీనారాయణ భుజంమీద ఖరీదైన సూటువేసుకున్న మనిషి తాలూకూ హస్తం బలంగా పడేసరికి ఉలికిపడి ప్రక్కకు తిరిగాడు

అదేపనిగా తన ముఖంవేపే చూస్తున్న లక్ష్మీనారాయణ నుద్దేశించి "నేనురా! పరంధామయ్యను గుర్తుపట్టనేలేదా! నేను నిన్ను చూడగానే పొల్చుకున్నాను' అన్నాడా ఆగంతకుడు ముఖంనిండా సంతోషం పులుముకుని

లక్ష్మీనారాయణ ముఖంలో నవ్వు వెన్నెలలా ప్రాకింది "అరే" "నువ్వుటరా! పరం" ఎన్నాళ్ల కెన్నాళ్లకు" అంటూ పరంధామయ్య రెండుచేతులు పట్టుకుని వూపేశాడు

క్యూ జరగకపోయేసరికి వెనుకవారు ఇబ్బందిగా మొఖాలు పెట్టారు అది గమనించిన పరంధామయ్య "దైవదర్శనం తరువాత ఇద్దరం కలిసి చేసుకుందాం, రా" అంటూ ఇవతలికి లాగేశాడు మిత్రుని ఇద్దరూ కలిసి అలా గులాబీ తోటలవేపు వెళ్లారు

వారిద్దరూ ఒకటవ తరగతి నుండీ కలిసి చదివారు ఇరువది సంవత్సరాల విడదీయరాని స్నేహం వారిది ఇరువురి హృదయాలూ ఆనందంతో తేలిపోతున్నాయి

"అవునూ, నువ్వు ఇల్లరికం అంటూ అదేదో పల్లెటూరు వెళ్లావుకదూ! నేను మద్రాసువెళ్లి బిజినెస్ పెట్టి అక్కడే సెటిల్ అయ్యాను డబ్బూ, పలుకుబడీ బాగానే సంపాదించాననుకో ఒక్కతే ఆడపిల్ల" "మరి నీ సంగతేమిటి?" అంటూ మెత్తగా వున్న గడ్డిపరకను గోటితో త్రుంచుతూ అడిగాడు పరంధామయ్య

గులాబీల సౌందర్యాన్ని తిలకిస్తున్న లక్ష్మీనారాయణ "ఆ వెళ్లాను! పల్లెటూరికి ముగ్గురు మగపిల్లలు పెద్ద వారిద్దరి పెళ్లిళ్లూ చేసాను చిన్నవాడు సూర్యం మిగిలాడు, వాడి పెళ్లి కూడా చేసి వాన ప్రస్తాశ్రమం స్వీకరించటమే తరువాయి పేరు మాత్రమే లక్ష్మీనారాయణగా మిగుల్చుకున్నాను సంపాదించిందేం లేదు

"అయితే నాకోసం ఒక కొడుకును మిగిల్చావన్నమాట! వియ్యమందుదామంటా వేమిటి?" అన్న పరంధామయ్యవంక ఎగాదిగాచూసి "చెప్పానుగా పేరు మాత్రమే లక్ష్మీనారాయణ నన్ను లక్ష్మి వరించలేదని. నీకు ఒక్కతే కూతురు పైగా బోలెడు ఆస్తిపాస్తులున్నాయంటున్నావు"

"నిన్ను వరించలేక పోతేనేం ఇపుడు నీకొడుకును వరిస్తుంది మన స్నేహంకన్నా విలువైన వంటావా ఈ ఆస్తిపాస్తులు!" అన్న పరంధామయ్య మాటలని అప్పటికి నవ్వులాటగా తీసిపారేశాడు లక్ష్మీనారాయణ

తిరుగు ప్రయాణమైన నారాయణని "అలా వీలుకాదు మద్రాసువచ్చి నా ఆతిధ్యం స్వీకరించి వెళ్లవలసిందే" నంటూ రెక్కపట్టుకొని లాక్కెళ్లి కార్లో కూలేసాడు.

పరంధామయ్య మాటలను బట్టి తానంచనా వేసుకున్న దానికంటే చాలారెట్లు అధికంగా కనుపించింది అతని అంతస్తు ఇల్లు దేవేంద్ర భవనంలా వుంది మరునాడు

(34వ పేజీ చూడండి)



కళ్లజోడు లేకుండ మీరు కంటి చూపు పొందగలరు!



మీకు ఇంతకన్న ఎక్కువ ఆనందాన్నిచ్చేవార్త మరొకటి ఉంటుందా!

'కాంటాక్ట్ లెన్స్'లను వాడండి

ఈ 'కాంటాక్ట్ లెన్స్'లు హ్రస్వదృష్టి, దూరదృష్టి మరియు అఫాకిక్ (కాటరాక్టు ఆపరేషను పిమ్మట), కెరాటోకోనస్, అనిసోమెట్రోపియా, అనిసికోనియా, పాలియోపియా మొదలైన దృష్టిదోషములు కలవారికి ఉత్తమమైనవి

'కాంటాక్ట్ లెన్స్'లను మీ కంటి పావలకు మీకుమీరే బహుసులభంగా పెట్టుకొనవచ్చును తీసివేసికొనవచ్చును - కొద్దిదినముల అభ్యాసంతో, మీ కళ్లకు పెట్టుకొన్న ఈచిన్న 'కాంటాక్ట్ లెన్స్'లు ఇతరులకు అగుపించవు కనుక మీ సుందర ముఖంలో ఎట్టిమార్పును వుండదు

మీ కంటి వైద్యుని సంప్రదించండి

ఇతర వివరములకు

ఆసియా కాంటాక్ట్ లెన్స్ లేబొరెటరీ
4/1, ఆండర్సన్ రోడ్,
మద్రాసు-600 006

ఫోన్
87865

మాత్రలు

REGD.

వాడండి ముఖ్యంగా ఆలస్యమైన క్రమముగాకాక పోయిన బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

MFRS SEFNU & CO ,MADRAS 21

నిరుద్యోగులకు పారిశ్రామికులకు వ్యాపార సంస్థలకు అత్యంతఉపయోగం

అంబడిపూడి స్టాల్‌స్టీల్ ఇండస్ట్రీస్

పెట్టుబడిలేకుండా కొద్దిపెట్టుబడితో ఉపయోగంకంటే ఎక్కువగా డబ్బుసంపాదించగల 200 పథకాలూ సబ్బు పెయింట్లు వార్నిష్ - లవంతి ప్రజలకవసరమైన అనేక వస్తువులు ఇంటిలోనే స్వయంగా తయారుచేసే విధానాలు లీటికోకాలనుమడిసరుకులు యంత్రాలు వారికొరకు రూపాయలు తిరిగే తెలిబడిలు మొత్తం దేశంలోని సంస్థలు బిరుదనామాలు వస్తువులు కలవు

12 రూపాయలు పంపితే జిష్టరుపోస్టులోపథకాలు VP పద్ధతి లేదు

జిలజిప్రచురణలు విజయవాడ 3

మూలశంకకు

త్వరగా నమ్మకమైన

హాడన్‌సా

విశేషనమునుతో చికిత్సను పొందండి

- శస్త్రచికిత్స అవసరములేదు!

మండు టెండ మంచిగంధం

(13 వ పేజీ తరువాయి)

మళ్లీ అడిగాడు "నేను చెప్పినది ఏమాలో చించావు" అంటూ

ఏమంటాడు తన కొడుక్కు ఇంత అదృష్టం పడుతుంటే ఏతండ్రి కాదనగలడు అతని మౌనాన్ని గమనించిన పరంధామయ్య "అమ్మాయి మొన్ననే కాశ్మీరు వెళ్లింది పదిహేను రోజులవరకూ రాదు లేకపోతే నీవు చూసి వెళ్లేవాడివి" అన్నాడు

"అబ్బే అదేంలేదు పరం, నువ్వు అబ్బాయిని చూడాలన్నావా! అక్కరలేదులేవోయ్ అన్నాడు భరోసాగా" అందమైన ఆపరిసరాలలో కోడలిని ఇంకా అందంగా వూహించుకున్న నారాయణ

"అయితే ఇరువది రోజులకొక లగ్నం వుంది అది తప్పితే ఈ సంవత్సరానికి మరి లగ్నాలు లేవట్ట ఇవ్వాళ దశమి, సోమవారం దివ్యంగా వుంది తాంబూలాలు పుచ్చుకుందామా లేక మీవాడిని సంప్రదించాలా" అన్న పరంధామయ్య మాటను మధ్యలోనే అందుకుని "మావాడు నామాట కాదనడు ఇల్లరికపు టల్లుడినైనా ఇంట్లో నాకెదురు లేదుకాని ఈరోజులలో కూడా వధూవరులను ఒకళ్ల నొకళ్లు చూసుకొనకుండా ఈ నిశ్చితార్థ మేమిటా అని ఆలోచిస్తున్నాను" అన్నాడు నారాయణ

"వారి నీ అసాధ్యం కూలా! వాళ్లు చూసుకునే దేమిటి, మన పిల్లలు మన ప్రతిరూపాలు కాదూ! మనమీపనిచేసి అటు నువ్వు మీవాళ్లనూ, ఇటు నేను అమ్మాయినీ ఒక్కసారి ఆశ్చర్యంలో ముంచివేద్దాం" అన్నాడు మీసం దువ్వుకుని పరంధామయ్య

"మరి ఇంత కొద్దికాలంలో పనులు అవ్వవద్దూ?"

"డబ్బులోయ్ డబ్బులు అవివుంటే కొండ మీది కోతి దిగివస్తుంది" అంటూ ప్రక్కనే వున్న ఇనప్పెట్టె తెరచి నోట్లకట్టను బయట పెట్టాడు పరంధమయ్య

తాంబూలాలు పుచ్చుకొని పరంధామయ్య ఇచ్చిన పాతిక వేలూ తీసుకుని ఇల్లు చేరాడు లక్ష్మీనారాయణ

"ఏమిటి నాన్నా! నాకు పెండ్లేమిటి?" అంది నారాయణ గడప దాటిన క్షణం నుడి గాలిలా తండ్రి గదిలోకి వచ్చిన లలిత

"తప్పదమ్మా! స్నేహితుడిని మోసం చేస్తున్నానన్న బాధ వున్న ఈ అవకాశం జారిపోతే నేను నీకు ఈ జన్మలో పెండ్లి చేయలేను"

"కాకపోతేనేం? మోసం చేసి నన్ను కట్టబెట్టినా, తరువాత నేను సుఖపడతానని నమ్మక మేమిటి?"

"నువ్వు సుఖపడినా లేకున్నా ఇది కాకపోతే నీకీ జన్మలో పెళ్లి కాదు అన్నీ వుండే నీకు పెండ్లి చయ్యలేక పోయానన్న బాధ నేను భరించలేను ఈ విధంగానైనా నీ పెండ్లి జరిగి లిరాలి నా మాట కెదురు చెప్పకు" అన్న తండ్రి మాటలకు ఇంకేమనే ధైర్యం లేక నోరు మూసుకుని వూరుకున్నా ఆమె గుండె నిండా గుబుళ్లే

సూర్యం అదృష్టాన్ని గురించి ఆ పల్లెటూరిలో పెద్ద ప్రచారం చెలరేగింది పెండ్లికి పెద్ద ఎత్తున పల్లె పల్లె అంతా కదిలివచ్చారు సూర్యం అదృష్టం చూసి తరించాలన్నట్లు

విడిదింట్లో దిగిన ఆడవారు పెళ్లి వారిల్లూ, పెళ్లి కూతురిని చూడాలని ఒకటే ఆరాటం వియ్యపురాలిని వేధించి మరీ తీసుకు వెళ్లారు ఇల్లూ ఆ వైభవమూ చూసి మతులు పోగొట్టుకున్నారు పెండ్లి కుమార్తెను చూపెట్టమని అడిగారు

"మంగళ స్నానం చేయిస్తున్నా"రన్నారు

కొంత తడవవరకు మరల అడిగితే "ఎక్కడో పూలజడ వేస్తున్నా" రన్నారు ఇంకోసారి "గౌరి పూజకు" వెళ్లిందన్నారు

ఆడవారిలో కొందరికి అనుమానం వచ్చింది గుస గుసలు బయలుదేరాయి పెండ్లి కుమారుడు మండపం మీదికి వచ్చాడు ఆడవారంతా పెండ్లి కుమార్తెను చూడాలని ఆతురతతో గుమ్మం కేసి చూస్తున్నారు

వధువును తీసుకురమ్మని పురోహితుడు పాలికేక పెట్టారు గడపలో కాలు పెట్టిన పెండ్లి కుమార్తెను చూసిన ఒక్కరి ముఖాన నెత్తురు చుక్క లేదు పెండ్లి కుమారుని ప్రక్కన కూర్చోబెట్టారు మన్మథునికి మారుపేరుగా వున్న సూర్యం ప్రక్కన గొంగిళి పురుగులా తోచింది లలిత అందరికి సూర్యం తల్లి చివాల్న లేచి సూర్యం దగ్గరికి నడచింది ఈ లోపలె ఎద్దుల్లాంటి పదిమంది కర్రలతో పందిట్లో

ప్రత్యక్ష మయ్యారు బయట ప్రహరీ గేట్లు మూయబడ్డాయి ఇవన్నీ చూసిన వారికి పై ప్రాణాలు పైనే పోయాయి ఎవరికి వారు "ఎరక్కపోయి ఈ పెండ్లికి వచ్చాంరా భగవంతుడా!" అనుకున్నారు పరిస్థితి గమనించిన సూర్యం లలిత మెడలో "తాళి" కట్టాడు

మామగారు ఏమివ్వబోయినా సూర్యం నిరాకరించాడు "ఇపుడు నేను మీనుండి ఏమి స్వీకరించినా అందరూ మీ సొమ్ము కాశించి మీ అమ్మాయిని వివాహమాడా ననుకుంటారు గాని, నాతండ్రిమాట విని పిల్లను కూడా చూడకుండా చేసుకున్నానని ఎవరూ అనుకోరు అవన్నీ మీరే వుంచుకోండి" అన్నాడు

అతని మనసు కుతకుత ఉడికిపోతున్నది ఇంట్లో వారందరిమీదకసి అందరినీ ఏదైనా చేసేయాలన్నంత పగ కలుగుతోంది వదిన పరిహాస మాడింది "ముద్దుల మరిదీ! మీనాన్న నీకో బంగారు పంజరం సంపాదించి పెట్టాడ"ని వుండు మీద కారం చల్లినట్లు సూర్యం మనస్సు భగ్గున మండింది ఎవరికీ చెప్పకుండా పట్నం వెళ్లిపోయాడు

మూడవనాడు ఎవర్ అమ్మాయితో సహా వచ్చాడు ఎవరూ అనలేనిమీ అనలేదు వదినగారేదో కలుగజేసుకోబోతే, తల్లి అందుకుని "మగవాడు వాడికేం మహారాజులా వాడిష్టమొచ్చినదాన్ని తెచ్చిపెట్టుకుంటాడు ఈమారెమ్మతో కాపురం చేయటానికి వాడి ధర్మం కాలింది" అంటూ సమర్థించింది

సూర్యం పగలూ, రాత్రీకూడా సాధ్యమైనంత వరకూ బయటకు రావటంలేదు ఆమెలోటిదే లోకం అన్నట్లుంటున్నాడు

ప్రొద్దస్తమానం "లలితా! మాకు కాఫీ తెచ్చిపెట్టు" "లలితా! మాకు ఏదన్నాటిఫిన్ తెచ్చిపెట్టు" "మా కిద్దరికీ భోజనం ఇక్కడికే పట్రా" అంటూ కేకలు తీరా వాళ్ళడిగినవి తీసుకుని గదిలోనికి వచ్చేసరికి "డార్లింగ్ నీ పెదాలేమిటి ఇంత లేయగా వున్నాయి! అమృతమేమైనా దాచావా" అంటూ ఆమె పెదవులు ముద్దుపెట్టుకుంటూ, డియర్ నీ కౌగిలి స్వర్గానికి కూడా పోనివ్వనంటున్నది" అంటూ ఆమె యెముకలు "పెటపెటలాడేలా" తన కౌగిలిలో నలిపేస్తూనో కనిపించేవాడు

ఈ చర్యలని లలిత చూసి ఈర్ష్యతో ఏడవాలి అపుడు తను కసితీరా నవ్వుకోవాలని సూర్యం కోరిక కాని అడిగినవన్నీ చిరునవ్వుతో లందిస్తున్న లలితనుచూసి "కసి" ఇలాకూడా తీరకపోయేసరికి కోపం ఇంకా తారాస్థాయికి చేరేది "మొద్దావతారం అది కూడా తెలుసా" అంటూ నుదురు కొట్టుకునేవాడు

మొదట్లో అందరూ పట్టించుకొనక పోయినా లలిత ఆ అమ్మాయికి అన్నీ అందించటం కష్టం కలిగింది అందరికి పైగా ఆమె "అదిబాగోలేదు, ఇది బాగోలేదు" అని లలితని పనిమనిషికన్నా హీనంగా తిట్టడం బొత్తిగా నచ్చటం లేదు అత్తగారికి

ఒకసారి ఆమెకు జ్వరం వచ్చింది లలిత పరిచారికలా సేవచేసింది ఆమెకు జ్వరం తగ్గిపోయిన తరువాతకూడా లలితలో సేవ లందుకునే అవకాశం కోల్పోవటం ఇష్టంలేక తగ్గనట్లే నటిస్తున్నది సూర్యానికిది కొంచెం బాధకలిగించింది

ఒక రోజు కాఫీ తెచ్చి యిచ్చింది ఇద్దరికీ లలిత కప్పు నోటికానించుకుని తిరిగి గోడకేసి కొట్టి "కాఫీయా! ఇది కషాయమా?" అని గర్జించింది

కాఫీ త్రాగుతున్న సూర్యం ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాడు కాఫీ తనకి రుచిగానే వున్నాయి

"ఇంకా అలాగే దయ్యంలా నిలబడ్డావా! వెళ్లి వోవల్టిన్ తీసుకురా" అంటూ నిలబడిన లలితని బంగా కాలితో తన్నింది లలిత తల వెళ్లి గోడకు కొట్టుకుంది

సూర్యంలోని మానవత్వం మేలుకున్నది ఎంత కాదన్నా లలిత తన యిల్లాలు ఈమె తను యిచ్చే సొమ్ము కాశించి శరీరం అప్పగించే బజారు స్త్రీ

"స్కాండ్రల్! యూ ఫర్స్ట్ గెటవుట్" అంటూ జుట్టు పట్టుకుని "నీకెంత అహంకారం కిరాయికి వచ్చినదానివి, దానిని కాలితో తంతావా!" అంటూ బజార్లోనికి నెట్టి ఛళ్లున తలుపు వేసుకున్నాడు ఏడుస్తూ అక్కడే నిలబడిన లలిత దగ్గరికివచ్చి వొదార్పుగా ఆమె భుజంమీద చేయివేసి ఆమె కళ్ళలోకి చూసాడు

లలిత ఎంత వికృతంగా వున్నా ఆమె మనసెంతో అందంగా వుండి ఆ అందం ముందు శరీరాకృతిని కనిపించనీయలేదు ఆ సంవత్సరం పంట అధికంగా పండ సంసారం పాలు పొంగినట్లు పొంగింది అప్పటినుంచీ సూర్యంతో బాటు మిగిలినవారుకూడా లలితను అపురూపంగా చూసుకుంటున్నారు

లలిత కండ్లలో తిరిగిన నీటిపొర చూసి నొచ్చుకున్న ప్రమోద "పిన్నీ! నీ మనసు నొప్పించానా" అంది దీనంగా

"లేదమ్మా మీ బాబాయిగారు వచ్చినట్లున్నారు చూసివస్తానుండు" అంటూ క్రిందికి వెళ్లింది

స్వగ్రామానికి వెళ్లిన మోహన్ రావటానికి దాదాపు నెల రోజులు పట్టింది బస్సు దిగగానే ప్రమోదకు మతూచివచ్చిన సంగతి తెలిసింది మోహన్ గుండెలు దడదడలాడాయి ప్రమోద అనాకారితనాన్ని యే



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వై. ఎస్. ఆర్. కావలి.

ప్రేమించుకున్న హృదయాలెప్పుడూ భగ్న హృదయాలై పోతాయి ఎందుకు:

ప్రేమ భవనానికి గట్టి పునాది వేయక పోవడం వల్ల.

ఎస్. వి. ఆర్. బెంగుళూరు

సమాన హక్కులంటూ పోరాడే ఈ కాలంలో స్త్రీలకంటూ ప్రత్యేకంగా బస్సు సీట్లు కేటాయించడం దేనికి:

మీకూ మాకూ కూడా సుఖంగా వుండడానికి! సాటి మనిషి పట్లం కనీసపు సభ్యత ప్రదర్శించే సంస్కారం వుంటే మాకీ ప్రత్యేక సీట్లు అక్కర లేదు.

కె. ఎస్. ఎన్. ధర్మవరం

తమరు ఎంత స్త్రీ సమానత్వం గోలపెట్టినా ఒక వంక పురుషుడు స్త్రీకంటే ఒక్క శరీరకంగా బలవంతుడు అని మీరే స్త్రీ ఇలహినత ఒప్పుకుంటున్నారు సంతోషం.

శారీరకంగా బలవంతులైనంత మాత్రాన గర్వపడ్డంలో అర్థం వుందా అని!:

కె. ఎస్ ఎన్. ఖానాపూరు

ఈ సమాజంలో మనిషికి వున్న విలువ ఎటువంటిది. ఆ విలువను మనిషి ఎలా వినియోగించేసుకుంటున్నాడు.

మనిషి సమాజానికెంత వరకూ వినియోగపడుతున్నాడో అతగాని విలువ అంతే వుంటుంది. కాని, స్వార్థం నేర్చిన మనిషి తనకొచ్చిన అవకాశాన్ని పట్టి సమాజ శక్తిని తన స్వంతానికి హాయిగా వినియోగించుకుంటున్నాడు.

జి. ఎమ్. డి. హైదరాబాదు

మీరు రచించిన 'ప్రేమించు ప్రేమకై' గురించి ఇద్దరు వాదులాడు కుంటూండగా విన్నాను. ఒకరు దాల్లో ఏముందటే రెండోవ్యక్తి అంతా దాల్లోనే వుందని మీ డిఫెన్సుకొస్తున్నాడు. మీరా నవల ఎందుకు రాసినట్టు.

ఒకసారి ప్రేమలో మోసగింపబడిన స్త్రీ మళ్లీ ప్రేమలో పడడానికి భయపడుతుంది. నిజమైన ప్రేమ గంభీరంగా లోతుగా ప్రవహించే నదిలాగా గోలగోలగా ప్రవహించదు. అన్న నా ఉద్దేశ్యానికై అల్లిన కథ. ఏది రాసినా అందరినీ మెప్పించడం కోసం ప్రయత్నించడం దండగ కదా. అందరికీ అన్నీ నచ్చాలని లేదు కద.

ఎమ్. కె. ఎస్. ఎమ్. చిత్తూరు

కట్నం తీసుకోను. కాని ఆస్థి లేదని అయిష్టత చూపుతున్నారు. అందుకే మీ స్త్రీ జాతిపై జాలి చూపరాదంటాను.

అయితే జాలి చూపాలనా కట్నం తీసుకోకపోవడం.!

వై. ఆర్. ఆర్. హైదరాబాదు

ఎంతటి విశాల దృక్పథం వున్నా ఒకరి కోకర అర్థం చేసుకొనుట. . . .

దుర్లభం అంటారా? కాదు. ఒకళ్లని ఒకళ్లు అర్థం చేసుకుందుకు కావలసినది విశాల దృక్పథం కాదు. సహృదయం. సాటి మనిషిగా గౌరవం కావాలి ముందు.

జి. వి. కె. ఆర్. హైదరాబాదు

ధైర్యంగా ఆలోచనలైతే చేస్తాం గాని ఆచరణల్లో పెట్టడానికి ఏం చేయాలి? అర్థం కావడంలేద కె. రా. గారూ.

చూడండి సార్, అవి ధైర్యం అయిన ఆలోచనలు. చదరంగంలో పావుల్లాంటివి. ముందుకు తోస్తే వావవచ్చు కాని అదే గెలుపు అటకి నాంది కూడా కావచ్చు కదా. అంచేత ధైర్యంగా ఆలోచనలు ఆచరణ వేపు రానివ్వండి మరేం ఫరవాలేదు.

ఎమ్. ఎస్. పి. ఆర్. విజయవాడ.

నేను కథలూ నవలలూ చాలా రాశాను. ఏ పత్రికలో ప్రచురించే అవకాశం వుందోచెప్తారా?

ఎలా చెప్పను? కనీసం ఆడపేరేనా పెట్టుకుని రాయిబాబూ. ఏ పత్రికకు పంపినా చదివేనా చూస్తారు! లేదా ప్రచురించేనా చదువుతారు. బాగా పేరు వచ్చేశాక నేనేనండీ ఫలానా రచయిత్రి పేరు అంటూ చెప్పీచెప్పనట్టు చెప్పి బయట పడవచ్చు. ఎలా వుంది ఐడియా?

జె. బి. ఆర్. సంగారెడ్డి.

పెద్దచదువు వుండి సంస్కారం లేని మనుష్యులను ఏమనాలి?

వాళ్ళ సంఖ్య ఎక్కువ. అంచేత ఏమీ అనకూడదు మనం. అయినా మన విద్యారంగం చూస్తూ వుంటే చదువుకీ సంస్కారానికీ, చదువుకీ, తెలివికీ చదువుకీ సత్కారానికీ ఎటువంటి సంబంధంలేదని యిట్టే గ్రహించవచ్చు.

మాత్రం భరించలేడు. దీని పరిణామ మెలా వుంటుందో ననుకుంటూ యిల్లు జేరాడు.

భర్త కాళ్లకునీళ్లిచ్చి మంచినీళ్లు తెచ్చింది ఆమె. చేతిలోని గ్లాసందుకుని ప్రమోద ముఖంలోకి చూసాడు.

"ఏమిటలా చూస్తున్నారు" అంది కళ్లు క్రిందికి వాల్చుకుని.

అందరికి స్పోటకం మచ్చలు వికారాన్నిస్తాయి. నీ కేమిటో క్రొత్త అందాన్ని తెచ్చి పెట్టాయని చూస్తున్నాను అన్నాడు ఆమె బుగ్గ మీద చిటిక వేసి.

"అబ్బ కొయ్యండి కోతలు, నా అందం తరిగిపోయిందని బాధ పడతానని నన్ను మభ్య పెట్టటాని కంటున్న మాటలని తెలుసుకోలేనంత అవివేకిని కాదు. కాని మీరనుకున్నట్లునే నిపుడు బాధ పడటంలేదు సరికదా సంతోషిస్తున్నాన్న సంగతి మీరు గ్రహించాలి. ముఖంమీద ఈ గుంటలే కాదు. ఇంతకంటే

మండుటెండ మంచిగంధం

పెద్ద ప్రమాద మేదైనా జరిగినా చింతించను."

"బాబు నిద్ర లేచాడు తీసుకోమ్మా" అంటూ లలితమ్మగారు పైకి వచ్చింది. ఆమె బుజాన వున్న బాబుని తీసుకుని "భోజనాలయ్యాయా పిన్నీ" అంది ప్రమోద.

"అయినాయమ్మా. అబ్బాయి వచ్చినట్లున్నారు ఇంటి దగ్గర అందరూ బాగున్నారటనా" అని అడిగి క్రిందకి వెళ్ళిపోయింది.

ఆశ్చర్యం నుండి తేరుకొని మోహన్ "ప్రేమూ! ప్రపంచంలో ఇది ఎన్నో వింత. జబ్బు చెయ్యటం మంచికే నంటున్నావు. ప్రమాదం జరిగినా బాధపడ నంటున్నావు. అన్నిటిని మించి లలితమ్మ గారిని పిన్నీ అంటూ ఇంత తియ్యగా పలుకరిస్తున్నావు. ఇదంతా నిజమా! నేను కలగంటున్నానా!" అన్నాడు మోహన్.

"నిజంగా నాకీ రోగం రావటం శిక్ష కాదండి వరం" ఈ జబ్బు చెయ్యకపోతే మీరు చెప్పిన మనసు యొక్క నిలువలు నా కెప్పటికీ తెలిసేవి కావు. లలిత పిన్ని రూపం, వేసవికాలపు మండుటెండ అయితే ఆమె మనసు ఆ తాపాన్ని ఉపశమింప జేసే మంచి గంధం ఆ సంగతి నాకిన్నాళ్లకు గాని తెలియలేదు."

"అందుకే అంటారు అన్నీ మన మంచికే జరుగుతాయని. శరీరానికి శోకిన ఈ మసూచి నా మనసులోని మాలిన్యాన్ని కడిగివేసి మరీ వెళ్ళింది." అంటున్న ప్రమోదను అనురాగంతో, ఆత్మీయతతో, అన్నిటికన్నా ఆమెలోవచ్చిన మార్పుకు కలిగిన సంతృప్తితో దగ్గరకు తీసుకున్న మోహన్ గుండెలో అందంగా అమరి పోయింది ప్రమోద.